క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గోవర్ధనగిరి పూజ



అలంకరణలో శ్రీ బలభద్ర శ్రీకృష్ణ స్వామివారు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో వెలసిన శ్రీ చైతన్య ప్రభు మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో జగన్నాథ మందిరంలో మంగళవారం గోవర్ధన గిరి పూజను వైభవంగా నిర్వహించారు. మందిరం అధ్యక్షుడు నవదీప్ నరసింహదాసు ఆధ్వర్యంలో బలభద్ర శ్రీకృష్ణుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోవర్ధన లీల ప్రవచనాన్ని భక్తులకు వివరించారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

నంద్యాల(న్యూటౌన్): ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సీపీఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నంద్యాల పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ.. మహిళల హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17, 18, 19 తేదీల్లో నంద్యాలలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సోమన్న, శ్రీనివాసులు, మున్ని, షాహీన్ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

నంద్యాల(న్యూటౌన్): విజయవాడలో ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహించే 30 గంటల నిరసన దీక్షను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునఃపంపిణీకి వ్యతిరేకంగా దీక్షలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాబా ఫక్రుద్దీన్, ప్రసాద్, సోమన్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దార్శనికుడు నెహ్రూ

ఆళ్లగడ్డ: ఆధునికతో కూడిన సాంకేతిక విద్యను అందించి జవహర్‌లాల్‌నెహ్రూ దేశాభివృద్ధికి శ్రీకారం చుట్టారని ఆళ్లగడ్డ పట్టణ సీఐ రమేష్ బాబు కొనియాడారు. పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బన్న, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంగన్న, హెచ్‌ఎం వీర రాఘవయ్య ఉన్నారు.

గోస్పాడు: శ్రీరాంనగర్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయరావు మాట్లాడుతూ నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

బాలలే భవితకు పునాదులు

నంద్యాల(వ్యవసాయం): నేటి బాలలే బంగారు భవితకు పునాదులని ఎంఈఓ శివరాం ప్రసాద్, 13వ వార్డు కౌన్సిలర్ సరస్వతి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ పింగళిసూరన స్మారక శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాల్వనాగరాజు, నీలకంఠం ఆచారి, గ్రంథాలయ ఇన్‌చార్జ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే పాఠశాలల మూత

నంద్యాల(న్యూటౌన్): కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే దేశంలో ప్రభుత్వ పాఠశాలలు మూత పడ్డాయని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమొక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.శంకర్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్‌ఎండీ రఫి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో నవీన్ అధ్యక్షతన పీడీఎస్‌యూ మహాసభను నిర్వహించారు. వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు షైక్, షాహీద్, వినోద్, నవీన్, నాని, గిరి, శంకర్ పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని ఎస్పీజీ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలను బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎస్జీఎఫ్ సెక్రటరీ శివకుమార్ మంగళవారం తెలిపారు. పోటీలను డీఈఓ సుధాకర్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. అండర్- 17 బాల, బాలికల రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల అనంతరం రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ నెల 15 నుండి 17వ తేదివరకు ఈ పోటీలు జరుగుతాయన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా
- ఘనంగా బాలల దినోత్సవం



విద్యార్థులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా

నంద్యాల(న్యూటౌన్): విద్యార్థులు చక్కగా చదివి మంచి పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ముల్లాన్‌పేట ఉర్దూ హైస్కూల్‌లో బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీరత్ క్విజ్ పోటీలు జమాన్ అధ్యక్షతన నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన షేక్ షకీరాకు రూ.10వేల ప్రథమ బహుమతిని ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా చేతుల మీదుగా అందజేశారు. అలాగే రెండవ బహుమతి రూ.5వేలు. 3వ బహుమతి రూ.3వేలు, 17మందికి కన్సొలేషన్ బహుమతులను అందజేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఈ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వా సల్లం (మహమ్మద్ ప్రవక్త) జీవిత చరిత్ర మహోన్నత నడివడికను విద్యార్థులు అవలంబిస్తూ మరింత అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అబులైజ్, అతావుల్లాఖాన్, న్యాయవాది మదిని, సలాముల్లా, ఆరిఫ్‌నాయక్, నిజాం ఖాన్, పాఠశాల కరస్పాండెంట్ ఖాజాఉస్సేన్, నవభారత్ ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

■ పట్టణంలోని కేఎస్‌ఎం మున్సిపల్ పాఠశాలలో హెచ్‌ఎం అసదుల్లా ఉసేన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ, పాఠశాల స్థల దాత ఖాదారాబాద్ నర్సింగారావు చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ గెలివి సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రసాద్‌లు నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్‌గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ శివకుమార్, వరప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

■ పట్టణంలోని భారతి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని చైర్మన్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు.

■ బాల అకాడమిలో కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవిలత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

■ పట్టణంలోని ఎస్పీజీ ఆవరణలోని అంధుల పాఠశాలలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎర్రిస్వామి, రవి, విష్ణు, శేఖర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

■ బాలల దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 వేల విలువ చేసే క్రీడా పరికరాలను అధ్యక్షులు రవికృష్ణ , సహదేవుడు, ప్రసాద్, కార్యదర్శి మామిళ్ల నాగరాజు పంపిణీ చేశారు.

నంద్యాల(అర్బన్): స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నెహ్రూ చిత్రపటానికి పూటమాలలు వేసి నివాళులర్పించారు . పార్టీ పటణ అధ్యక్షులు చింతలయ్య, వాసు ప్రసాదు, మస్తాన్, రఫి తదితరులు పాల్గొన్నారు.



దొర్నిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న చిన్నారులు

చాచా నెహ్రూకు నివాళి

దొర్నిపాడు: మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు నివాళులు అర్పించారు.

శిరివెళ్ల: స్థానిక గ్రంథాలయంలో రిటైర్డ్ ఎంఈఓ, రిటైర్డ్ హెచ్‌ఎంలు నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేడీసీసీ బ్రాంచిలో మేనేజర్ రేణుక జెండాను ఎగరవేశారు.

ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి హెచ్‌ఎం షరీఫ్‌తో పాటు ఉపాధ్యాయులు, చిన్నారులు నివాళులర్పించారు.



విద్యార్థులకు ఆటవస్తువులు అందజేస్తున్న ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ



కేఎస్‌ఎం మున్సిపల్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాగరాముడు

ప్రభుత్వ వైద్య కళాశాల డాక్టర్ల అసోసియేషన్ ఎంపిక



నూతన అసోసియేషన్ సభ్యులతో ప్రిన్సిపల్ స్వర్ణలత

నంద్యాల టౌన్: నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల యూనిట్ డాక్టర్ల అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 2023-25 రెండు సంవత్సరాల కాలపరిమితితో అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా డాక్టర్ రాజశేఖర్, కార్యదర్శిగా డాక్టర్ ఆనందకుమార్, వైస్ ప్రెసిడెంట్‌లుగా డాక్టర్లు పద్మజ, నాగేంద్రప్రసాద్ నాయక్, సాయికిరణ్, ట్రెజరర్‌గా నిరంజన్, జనరల్ కౌన్సిల్ మెంబర్లుగా ద్వారకానాథ్, రాజేశ్వరి, కిరణ్ కుమార్ జాయింట్ సెక్రెటరీలుగా మదన్ మోహన్, సుధారాణి, అరుణ జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ధీరజ్, మహేంద్రనాథ కుమార్, మల్లికార్జున, మహమ్మద్‌రఫి, హరికృష్ణ, నిస్సి ప్రియ ఎంపికయ్యారన్నారు.

సామూహిక అభిషేకాలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని కోటా వీధిలో వెలసిన శ్రీరమాసమేత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీకమాసం మొదటి రోజును పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 108 పార్థివ శివలింగాలకు సామూహిక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు ప్రసన్న కుమార్‌శర్మ ఆధ్వర్యంలో 108 మంది మహిళలతో ప్రత్యేక పూజలు చేశారు.

యువత సన్మార్గంలో నడవాలి

నంద్యాల(అర్బన్): యవత పాపములను వదిలి దేవుని మార్గంలో నడవాలని ఫైర్ గాస్పల్ మినిస్ట్రీస్ అమరావతి బ్రదర్ జాన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గిప్సన్ కాలనీలో వెలసిన బర్మాశాల తెలుగు బాప్టిస్ట్ చర్చి మూడవ సంఘ వార్షికోత్సవానికి జాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక సంఘ కాపరి రెవ. విజయభాస్కర్ అధ్యక్షతన నూతన చర్చి నిర్మాణానికి భూమి పూజ చేశారు.

అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం

చాగలమర్రి: కార్తీకమాసం ప్రారంభ రోజైన మంగళవారం స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో శ్రీఅయ్యప్పస్వామి సేవాసమాజం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విరాళాలు అందజేసిన భక్తులకు శ్రీఅయ్యప్ప స్వామి సేవా సమాజం తరుపున సన్మానించారు. ఆలయంలో ప్రతిఏటా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆనవాయితీ ప్రతి ఏడాది పరిసర గ్రామాల నుంచి సుమారు 200 మంది భక్తులు మాలాధారణ చేస్తారని గరుస్వామి పోరుమామిళ్ల ప్రతాప రాయుడు తెలిపారు. వారికి కావలసిన సౌకర్యాలన్నీ ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న



ప్రథమ నంది ఆలయంలో భక్తులకు అన్న దానం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ

నంద్యాల(వ్యవసాయం): అన్న దానాల కన్నా అన్నదానం మిన్న అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా అన్నారు. మంగళవారం కార్తీక మాసం మొదటి రోజును పురస్కరించుకుని ప్రథమ నందిలో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రథమ నందీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో రూ.2 లక్షలతో సీసీ రోడ్డుకు కల్వర్టు ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న గణేష్ భక్త మిత్ర మండలి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, చలంబాబు, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో

గుడిపాటి గడ్డలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కమిటీ అధ్యక్షుడు కల్లు రామలింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

రేపు సీమ హక్కుల దినోత్సవ సభ



మాట్లాడుతున్న బొజ్జా దశరథ రామిరెడ్డి

నంద్యాల(సెంట్రల్): శ్రీబాగ్ ఒడంబడిక 86వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 16న నిర్వహిస్తున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సమితి కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సభ ఆవశ్యకతను వివరించారు. ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జలాల పునఃపంపిణీపై కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన జీఓ సీమ హక్కులకు విఘాతకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమ ఎడారిగా మారకుండా, కేంద్రం జీవోను అడ్డుకునేందుకు చేపడుతున్న సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.ఎస్.రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవులతో ఎన్నో ప్రయోజనాలు



అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): గోవు పాల నుంచి గోమూత్రం వరకు ఎన్నో ప్రయోజనాలతో పాటు, 300 గోవుల నుంచి 15 మెగావాట్స్ విద్యుత్‌ను తయారు చేయవచ్చని పూజ్యశ్రీ శోభితామాత, పత్తిపాటి రామయ్య అన్నారు. మంగళవారం శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో విద్యార్థులకు స్థిరమైన భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కళాశాల చైర్మన్ ఆచార్య రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. గోవు పేడతో పాటు, పేడ పిడకలు దహించటం వలన పర్యావరణానికి ఎంతో ఉపయోగమన్నారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులో కూడా విద్యార్థులకు గోవు గురించి పరిశోధన కోసం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అలాగే యోగా వల్ల కలిగే ఉపయోగాల గురించి 13 పుస్తకాలు రచించానని పూజ్యశ్రీ శోభితామాత తెలిపారు. అనంతరం అతిథులను సత్కరించారు. ఫౌండర్ ఆఫ్ సాయిల్ శ్రీకాంత్ హల్లు, డైరెక్టర్ హేమంత్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాల అమలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి
- 40వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

నంద్యాల(సిటీ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నాయకులు చెప్పిన వారికే పథకాలు అందేవని గుర్తుచేశారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 40వ వార్డులో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్‌తో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ఇళ్ల వద్దకే వస్తున్నాయన్నారు. సీఎం జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలే కాకుండా ఇవ్వని హామీలను కూడా అందించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పాంశావలి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, వాణిజ్యవిభాగం అధ్యక్షుడు మల్లికార్జున, నంద్యాల పట్టణ అధ్యక్షుడు పున్నాశేషయ్య, జాకీర్‌హుస్సేన్, సచివాలయాల కన్వీనర్ దాలమిల్ అమీర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

షుగర్ వ్యాధిపై అవగాహన



కరపత్రాలు విడుదల చేస్తున్న ఐఎంఏ బృందం

నంద్యాల టౌన్: ప్రపంచ డయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ, పనిల్ ఆధ్వర్యంలో మధుమణి హాస్పిటల్‌లో షుగర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ స్ఫూర్తిలు షుగర్ వ్యాధి ఎలా వస్తుంది, ఎవరికి రావచ్చు, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన వైద్యం జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. డాక్టర్ పెసల సునీత, డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ దీపక్, డాక్టర్ లలిత పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

రుద్రవరం: స్థానిక గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమైనట్లు లైబ్రేరియన్ శౌరెడ్డి తెలిపారు. స్థానిక మెయిన్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అందుబాటులో నూతన వంగడాలు

నంద్యాల(సెంట్రల్): రబీలో మంచి దిగుబడులనిచ్చే శనగ, పొద్దుతిరుగుడు, కుసుమ నూతన వంగడాలను రైతులకు అందుబాటులో ఉంచినట్లు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహ సంచాలకులు ఎస్.సీ.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పరిశోధనా స్థానం సమావేశ భవనంలో రబీ విత్తన దినోత్సవాన్ని నిర్వహించారు. పప్పు దినుసుల ప్రధాన శాస్త్రవేత్త డా.జయలక్ష్మి మాట్లాడుతూ...రబీలో శనగ రైతులు అధిక దిగుబడి పొందేందుకు నూతన రకాలైన ఎన్‌బీఈజీ-452, 857, 776తో పాటు కాబూలి శనగలో ఎన్‌బీఈజీ 119, 810 రకాలు అందుబాటులో ఉంచామన్నారు. చీడపీడల నివారణ గురించి డా.వెంకటరమణమ్మ, యాజమాన్య పద్ధతులపై డా.ప్రభాకర్ రావు రైతులకు వివరించారు. విత్తనోత్పత్తిలో యాంత్రీకరణ ఆవశ్యకతను డా.భాస్కర్‌రావు వివరించారు. కార్యక్రమంలో భాగంగా పరిశోధనా స్థానానికి మంచి విత్తనాన్ని అందిస్తున్న ఉత్తమ రైతులు చంద్రశేషారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హుస్సేన్, సుబ్బారెడ్డి, చౌడేశ్వరరెడ్డిలను సన్మానించారు.

శివాలయాల్లో కార్తీక మాస పూజలు

రుద్రవరం: మండలంలోని శివాలయాల్లో కార్తీక మాస పూజలు ప్రారంభమయ్యాయి. మంగళవారం భక్తులు ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి పూలు చేశారు. మండల కేంద్రమైన రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తుల సందడి మొదలైంది. ఆలయానికి వచ్చిన భక్తులు శివ నామస్మరణ చేస్తూ క్యూలైన్‌లో వెళ్లి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

చాగలమర్రి: కార్తీక మాసం సందర్భంగా చాగలమర్రి గ్రామంలోని చిన్న మకానం వీధిలో వెలసిన పాత శివాలయం, సంత మార్కెట్ సమీపంలోని శ్రీభీమలింగేశ్వరాలయాలకు మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తారు. ఆలయాల్లో భక్తులు దీపాలను వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత శివాలయానికి స్థానిక నల్లం శెట్టి వీధికి చెందిన ఉపాధ్యాయుడు పాశెం నాగయ్య అనే భక్తుడు రూ.25 వేల విలువ చేసే నాగాభరణాన్ని కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీభీమలింగేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు కార్తీక మాస పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాత శివాలయ కమిటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సభ్యులు శ్రీనువాసులు గౌడ్, చక్రపాణి గౌడ్, దామోదరుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు అయ్యేలా చూడాలి

చాగలమర్రి: ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని 104 జిల్లా నోడల్ అధికారి జయచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం చాగలమర్రి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 236 మందిని వివిధ పట్టణాలలో గల ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ గల ఆసుపత్రులకు రెఫర్ చేశామన్నారు. వారిలో 154 మందికి చికిత్సలు నిర్వహించామన్నారు. మిగతా 82 మందికి చికిత్స చేయించాల్సిన బాధ్యత ఆయా సీహెచ్‌ఓ, ఆరోగ్య, ఆశ కార్యకర్తల దేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు ఇమ్రాన్, సుల్తానా, సీహెచ్‌ఓ రమణమ్మ తదితరులు ఉన్నారు.

శాలివాహన సంక్షేమ సంఘం ఎన్నిక

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని భగత్‌సింగ్ గ్రంథాలయంలో మంగళవారం నంద్యాల జిల్లా శాలివాహన సంక్షేమ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర, రమణ ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా మద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా బలరాముడు, కోశాధికారిగా దస్తగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయిబాబా, డోన్ గురుమూర్తి, బనగానపల్లె సురేష్, పట్టణ అధ్యక్షుడిగా గురునాథ్, ఉపాధ్యక్షుడుగా నాగభూషణం, గౌరవాధ్యక్షుడుగా బండల రాముడు, సలహాదారునిగా తులసిరాముడును ఎన్నుకున్నారు.

సంక్షేమం కావాలంటే జగన్ రావాలి



బత్తలూరులో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ సంక్షేమం, అభివృద్ధి కొనసాగెందుకు ఏపీకీ జగన్ కావాలని, రాష్ట్రంలో ప్రతి పేదవాడి మోములో చిరునవ్వు అలాగే కొనసాగాలని ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బత్తలూరు గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో గ్రామానికి వివిధ పథకాలు, అభివృద్ధి పనులకు మొత్తం రూ 30,76,91,076 ఖర్చు చేశారన్నారు. ఇందుకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొశెట్టి నాగేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ రామకృష్ణల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్యామల, సర్పంచ్ చెంచమ్మ, ఎంపీటీసీ సాల్‌మెన్, నాయకులు ఉన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కూలూరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రమేష్‌బాబు, కౌన్సిలర్లు బద్రి సుధామణి, చిట్టి బోయిన వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.

చాగలమర్రి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి పనులకు 3వ సచివాలయానికి రూ.52.00 కోట్లు మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ తోలసమ్మ, ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక 3వ సచివాలయ వద్ద పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలో ప్రగతి డిజిటల్ బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. పీఏసీ చైర్మన్ కె.అబ్దుల్లా, వార్డు మెంబర్లు వి.షరీఫ్, ఖాశింపీరా, సుబ్బరాయుడు, సచివాలయ కన్వీనర్లు హుసేన్ బాష, అబ్దుల్లా, ఫారూఖ్, సిద్దిఖ్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో సంక్షేమ వెలుగులు

దొర్నిపాడు: నాగులున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ వెలుగులు నింపిందని ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయం-1లో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల కోసం రూ.15కోట్లు, అభివృద్ధి పనుల కోసం రూ.17.41 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు దేవమణి, శివరామిరెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాబు హామీలకు గ్యారంటీ లేదు

శిరివెళ్ల: చంద్రబాబునాయుడు హామీలకు గ్యారంటీ లేదని ఉప సర్పంచు బీ. ఇంతియాజ్ అన్నారు. మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా 11వ వార్డు 32వ పోలింగ్ బూత్ పరిధిలో పర్యటించారు. ప్రజా సంక్షేమంకు ప్రభుత్వం 3వ గ్రామ సచివాలయ పరిధిలో రూ. 25 కోట్ల వెచ్చిందని ఈఓఆర్డీ నాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్, మాజీ ఎంపీటీసీ ముల్లా అన్వర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుందామని ఆ పార్టీ మండల కన్వీనర్ నాగేష్, మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి పిలుపునిచ్చారు. ఏపీ కీ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రుద్రవరం 3వ సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాల బోర్డును, వెస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచు బైరి విజయలక్ష్మి, నాయకులు దేవగుడి జాకీర్, బైరి శంకర్, బ్రహ్మం పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

ఉయ్యాలవాడ : ప్రజలందరికి మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జెడ్పీటీసీ కసాని పుణ్యలక్ష్మిదేవి, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ కోరారు. బోడెమ్మనూరులో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రత్యక్షంగా 3509 మందికి రూ. 10,87,85,486లు, పరోక్షంగా 1105 మందికి రూ. 3,90,84,327 లబ్ధిచేకూరిందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు విరించారు.

గోస్పాడు: సంక్షేమ పథకాల ద్వారా జూలెపల్లె గ్రామంలో రూ. 26.15 కోట్లను అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందని సచివాలయాల కన్వీనర్, మాజీ ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జూలేపల్లె నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనసూయ, సర్పంచ్ మల్లేశ్వరి, ఎంపీటీసీలు మహేశ్వరమ్మ, సుబ్రమణ్యం, ఆవుల కాంతారెడ్డి పాల్గొన్నారు.

భీమవరంలో రూ.13.11 కోట్ల సంక్షేమ ఫలాలు

నంద్యాల(అర్బన్): రూ.13.11 కోట్లతో భీమవరం గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయని సర్పంచ్ భక్తవత్సలమ్మ తెలిపారు. నంద్యాల మండలం భీమవరం గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సుగుణ శ్రీ, ఈఓఆర్డీ మహీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.